# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 20 పేజీలు - 6 శనివారం 14 డిసెంబర్ 2024


## మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టివేత

**తొలి అక్షరం/సంగారెడ్డి,డిసెంబర్ 13 :** సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లిలో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. డ్రగ్స్ తరలిస్తున్నారన్న సమాచారంతో మొగడంపల్లి మండలం మాడిగి అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఓ లారీ డ్రగ్స్‌ను గుర్తించి వాటిని సీజ్ చేశారు. వాటి విలువ రూ.50 కోట్లు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఓడరేవు నుంచి వాటిని ముంబైకి తరలిస్తున్నారని తెలుస్తున్నది. పట్టుబడిన డ్రగ్స్‌ను చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కాగా, లారీ డ్రైవర్, క్లీనర్ పరారైన్లు అధికారులు వెల్లడించారు.ఈ తనిఖీల్లో డీఆర్ఐ, నార్కొటిక్ డ్రగ్స్ కంట్రోల్, సెంట్రల్ విజిలెన్స్ అధికారులు పాల్గొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డ్రగ్స్‌ను ఎక్కడి నుంచి తీసుకెళ్తున్నారు, దీనివెనక ఎవరున్నారనే విషయమై ఆరాతీస్తున్నారు.



- పెండింగ్ లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణమే ఇవ్వండి
- ఏపీ నుండి వచ్చే రూ.408 కోట్లను ఇప్పించండి
- రూ. 2,547.07 కోట్ల రికవరీ ఆదేశాలు ఏకపక్షంగా ఉన్నాయి
- మరోసారి సమీక్షించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలి
- నిర్మలా సీతారామన్‌ను కోరిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని వినతి
- కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ
- పెండింగ్ రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చ
- కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీకై విజ్ఞప్తి

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్13:** తెలంగాణకు రావాల్సిన నిధులు అందేలా చూడాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులను కలిశారు. ఈ సంధర్భంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి పలు కీలక అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు. తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో కేంద్రం చొరవ చూపాలని సీఎం ప్రత్యేకంగా కేంద్రాన్ని కోరారు. రాజస్థాన్ పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్ రెడ్డి, ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రులతో వరుసగా భేటీ అయ్యారు. ప్రధానంగా తెలంగాణ నిధులు, రైల్వే ప్రాజెక్ట పూర్తి, పలు అంశాలపై సీఎం రేవంత్ సుధీర్ఘ చర్చలు జరిపారు. కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ తో భేటీ కాగా, పెండింగ్ లో ఉన్న రైల్వే ప్రాజెక్ట్ లపై సీఎం చర్చించారు. అందులో కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, వికారాబాద్ - కృష్ణ స్టేషన్ల మధ్య పూర్తిగా రైల్వే శాఖ వ్యయంతో నూతన రైలుమార్గం నిర్మించాలని కోరారు.అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ తో భేటీ కాగా కీలక అంశాలపై చర్చ సాగింది. వెనక బడిన జిల్లాలకు పునర్విభజన చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను వెంటనే తెలంగాణకు విడుదల చేసేలా

వివరాలు 2లో

# అల్లు అర్జున్ అరెస్ట్




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 13:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్టు అయ్యారు. పుష్ప 2 సినిమా బెన్ ఫిట్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఓ మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఆమె కుమారుడు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సంధ్య థియేటర్ ఓనర్, అల్లుఅర్జున్ పై చిక్కడపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఓనర్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. తాజాగా అల్లుఅర్జున్ ను పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం ఆయనను చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో స్టేషన్ వద్ద భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు, తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఇటీవల అల్లుఅర్జున్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

- కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 13:** తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో

వివరాలు 2లో




## రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక

## అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం:కిషన్‌రెడ్డి



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 13:** సినీ హీరో అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సంబంధిత అధికారులకు ముందుగానే సమాచారం ఇచ్చినప్పటికీ అరెస్టు చేయడం ఉద్దేశపూర్వకంగా జరిగినట్లు అర్థమవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమ వేదిక వద్ద భద్రత కల్పించాల్సిన బాధ్యత పోలీసులదని, కానీ అది చేయకుండా వ్యక్తిగతంగా అల్లు అర్జున్‌ను టార్గెట్ చేయడం సరికాదని అన్నారు. రాష్ట్రంలో సినీ నటులను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది మరోసారి నిరూపితమైందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నానని అన్నారు.**అల్లు అర్జున్ అరెస్టులో పోలీ సుల తీరు దారుణం: బండి సంజయ్...**

వివరాలు 2లో


## మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

- ముందస్తు బెయిల్ పిటిషన్ వాయిదా
- జర్నలిస్టుపై దాడి ఘటనలో కేసు నమోదు



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 13:** నటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురైంది. జర్నలిస్టుపై దాడి ఘటనలో మోహన్‌బాబు వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం తిరస్కరించింది. జల్‌పల్లిలోని మోహన్ బాబు ఇంటి వద్ద జరిగిన ఘర్షణపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు తదుపరి దర్యాప్తు చేపట్టకుండా, తనను అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని ఆయన పిటిషన్ వేశారు. అయితే మోహన్‌బాబు అభ్యర్థనను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

## భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్




# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

## తగ్గిన ఉష్ణోగ్రతలు.. వణుకుతున్న జనం



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 13:** తెలుగు రాష్ట్రాలనూ మంచు ముంచేస్తోంది. చలితీవ్రత రోజురోజుకు పెరుగుతుంది. అటు దట్టమైన మంచుతో వాహనాలు, విమానాల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో భారీగా పొగ మంచు కురు స్తోంది. పొగమంచుతో విమానాల రాకపోకలపై ప్రభావం పడుతోంది. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ వెళ్లే విమానాలు ఆలస్యం అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో పొగమంచు ప్రభావం రోజురోజుకీ ఎక్కువవుతోంది. ఇక మంచు ఎక్కువగా ఉండటంతో విమానాల రాకపోకలకు సైతం ఆటంకం కలుగుతోంది. ఆదిలాబాద్, అల్లూరి జిల్లాల్లో కనిష్ట స్థాయికి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు రాష్ట్రాల్లోనూ కనిష్ట ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయి. అటు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగులలో అత్యల్పంగా 10 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. రాను న్న రోజుల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో

వివరాలు 2లో



## ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

- పిటిషన్‌ను కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్13:** ఎర్రకోటను తమకు అప్పగించాలని కోరుతూ మొఘల్ వారసులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఎర్రకోటను తమ పూర్వీకులు నిర్మించారని, దానిని ప్రభుత్వం తమకు ఇచ్చేయాలంటూ మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 మునిమనుమడి భార్య సుల్తానా బేగం ఢిల్లీ హైకోర్టులో 2021లో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు దానిని కొట్టివేసింది. గతంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ తమ పూర్వీకుల నుంచి అక్రమంగా తీసుకున్న ఎర్రకోటను తమకు అప్పగించాలని అందులో పేర్కొన్నారు. మొదటి స్వాతంత్ర్య యుద్ధం అనంతరం మొఘలుల ఆస్తులు, ఎర్రకోట వంటి కట్టడాలను బ్రిటిష్ వారు ఆక్రమించుకున్నారని, దీంతో దేశం విడిచి వెళ్లిపోయిన నాటి మొఘల్ చక్రవర్తి బహదూర్ షా జాఫర్-2 1862లో మృతి చెందినట్లు పిటిషన్‌లో తెలిపారు.వారు నిర్మించిన ఎర్రకోటను ప్రభుత్వం ఆక్రమించుకుందని

వివరాలు 2లో

# నిధుల విడుదలలో కేంద్రం చొరవ చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

చూడాలని కేంద్ర మంత్రికి సీఎం సూచించారు. నాలుగేళ్ల నుండి పెండింగ్‌లో ఉన్న రూ. 1800 కోట్లు తక్షణం విడుదల చేయాలన్నారు. ఉమ్మడి సంస్థల నిర్వహణ వ్యయం రూ.408 కోట్లను ఆంధ్రప్రదేశ్ నుండి ఇప్పించాలని కేంద్రాన్ని కోరారు. విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మధ్య రుణాల పంపిణీ విషయంలో తెలంగాణ నుండి ఏకపక్షంగా రూ. 2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్ష ఆదేశాల పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు సీఎం. అలాగే ఈ విషయంలో మరోసారి సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రాన్ని కూడా సీఎం అందజేశారు. అయితే కేంద్రాన్ని సీఎం కోరగా, సానుకూల స్పందన వచ్చినట్లు తెలుస్తోంది. ఏదిఏమైనా తెలంగాణ పట్ల వివక్షత చూపకుండా, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన అందేలా చూడాలని సీఎం కోరారు. సీఎం వెంట తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు కూడా భేటీలలో పాల్గొని తమ వాణి వినిపించారు.

# ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజా ప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

# తెలుగు రాష్ట్రాల్లో చంపేస్తోన్న చలి పులి

(మొదటి పేజీ తరువాయి)

కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఉత్తర, ఈశాన్య భారతం మీదుగా వీస్తున్న గాలుల ప్రభావంతో రాష్ట్రంలో చలి తీవ్రత పెరుగుతోంది. ఇక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాసులను చలి వణికిస్తోంది. రోజురోజుకూ పడిపోతున్న ఉష్ణోగ్రతల కారణంగా జిల్లా వ్యాప్తంగా మంచు కమ్మేసింది. ఆదిలాబాద్‌లో కనిష్ఠంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. చలికి తోడు గాలులు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపు హైదరాబాద్‌లో చలిపంజా విసురుతోంది. దీంతో నగర వాసులు బయటకు వచ్చేందుకు వణుకుతున్నారు.. ఉదయం 9 దాటినా చలి తీవ్రత కొనసాగుతోంది.

# ఎర్రకోటను అప్పగించాలని మొఘల్ వారసుల పిటిషన్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. తమ ఆస్తిని తిరిగి ఇప్పించాలని కోరారు. ఆస్తిని తమకు అప్పగించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేకుంటే అందుకు పరిహారం ఇప్పించాలని కోరారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం... ఆమె అప్పీల్‌ను తోసిపుచ్చింది.

# భారత రాజ్యాంగం ప్రతీ పౌరుడికి దిక్సూచి : రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, డిసెంబర్ 13:** భారతరాజ్యాంగం ప్రతి పౌరుడికి ఒక దిక్సూచి అని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించి 75 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లోని ఉభయ సభల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక చర్చ జరగనున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా లోక్‌సభలో శుక్రవారం ఉదయం జీరో అవర్ ముగిసిన తర్వాత చర్చ ప్రారంభమైంది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిగువ సభలో రాజ్యాంగంపై చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. దేశాన్ని ఐక్యంగా, ప్రజాస్వామ్యంగా, స్వావలంబనగా ఉంచేందుకు రాజ్యాంగం ఓ రోడ్‌మ్యాప్‌గా ఉపయోగపడుతుందని తెలిపారు. అయితే, ప్రతిపక్షాలు అనేక సందర్భాల్లో రాజ్యాంగాన్ని అవమానించాయని మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను దృష్టిలో ఉంచుకుని అనేక కీలక పథకాలను అభివృద్ధి చేసినట్లు చెప్పారు. కాగా, శనివారం వరకూ ఈ చర్చ కొనసాగుతుంది. సభ్యులు దీనిపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇక చర్చకు ముగింపుగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రేపు సమాధానం ఇవ్వనున్నారు.



# అల్లు అర్జున్ అరెస్టు ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం:కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ నటుడు అల్లు అర్జున్ అరెస్టు సందర్భంగా పోలీసులు వ్యవహరించిన తీరును కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. ఎక్స్ వేదికగా ఆయన శుక్రవారం ఈ అరెస్టును ఖండిస్తూ బట్టలు మార్చుకోవడానికి సమయం ఇవ్వకుండా బెడ్ రూమ్ నుంచి నేరుగా అరెస్టు చేసి తీసికెళ్లడాన్ని ఆయన తప్పుబట్టారు. ఒక జాతీయ అవార్డు గ్రహీతను, ప్రముఖ హీరో పట్ల ఈ రకంగా అమర్యాదగా వ్యవహరించి అవమానించి అగౌరవపరిచిన తీరు ఎంత మాత్రం సమర్థనీయం కాదని అన్నారు. తన నటనతో భారతీయ సినిమాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన ఓ నటుడు పట్ల పోలీసులు మర్యాదగా వ్యవహరించి ఉండాల్సిందని తెలిపారు. సంధ్య థియేటర్లో జరిగిన తొక్కిసలాటలో ఒక మహిళ మరణించడం చాలా దురదృష్టకరం, అయితే ఇది భారీ జనసందోహాన్ని నిర్వహించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని మాత్రమే ఈ ఘటన నొక్కి చెబుతుందని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాలన్నారు.

**తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పు లేదు: రాజాసింగ్...** తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్ తప్పు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలని గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్ వ్యాఖ్యానించారు.. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ట్విట్టర్ వేదికగా స్పందించిన రాజాసింగ్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు చేశారు. ఈ విషాదకరమైన తొక్కిసలాట ఘటన పోలీసు శాఖ వైఫల్యమేనని, జాతీయ అవార్డు గెలుచుకున్న అల్లు అర్జున్ కాదని అన్నారు. అలాగే అల్లుఅర్జున్ తన విజయాలతో తెలుగు రాష్ట్రాలకు ఎనలేని గర్వం తెచ్చారని తెలిపారు. ఆయన నేరుగా బాధ్యత వహించని దానికి అతనిని జవాబుదారీగా ఉంచడం అన్యాయం, అసమంజసమైనదని వ్యాఖ్యానించారు.

# రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదు

- ఎందరో మహానుభావుల అనుభవసారం
- నెహ్రూ పేరునే ఎన్నటికీ చెరిపేయలేరు
- లోక్‌సభలో రాజ్యాంగంపై చర్చలో ప్రియాంక

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్13:** భారత రాజ్యాంగాన్ని ఆమోదించుకొని 75వ ఏడాదిలోకి అడుగుపెట్టిన సందర్భంగా లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరుగుతోంది. జమిలిపైనా ప్రభుత్వం ముందుడుగు వేయడంతో వాడీవేడీగా చర్చ సాగింది. ఎందరో మహానుభావుల అనుభవ సారం మన రాజ్యాంగం అని అన్నారు. ఇందులో విపక్షాల తరఫున కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా చర్చను ప్రారంభించారు. ఎంపీగా ఇటీవలే పార్లమెంట్‌లో అడుగుపెట్టిన ఆమె.. లోక్‌సభలో ప్రసంగం చేయడం ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార భాజపా, ఆరెస్సెస్‌పై విమర్శలు చేశారు. రాజ్యాంగం అంటే సంఘ్ బుక్ కాదని ఆర్ఎస్ఎస్‌ను ఉద్దేశించి దుయ్యబట్టారు. భాజపా ఎల్లప్పుడూ గతం గురించే మాట్లాడుతుంది. కానీ, దేశ ప్రగతి కోసం ఇప్పుడేం చేస్తున్నారో వారు మాట్లాడాలన్నారు. దేశంలో జరిగే అన్నిటికీ నెహ్రూనే కారణమా? నెహ్రూ పేరును, ఆయన ప్రసంగాలను మీరు పుస్తకాల నుంచి తొలగించగలరేమో.. కానీ, స్వతంత్ర్య పోరాటంలో, జాతి నిర్మాణంలో ఆయన పాత్రను చెరిపేయలేరు' అని ప్రియాంక కౌంటర్ ఇచ్చారు.. ఈ సందర్భంగా 2017లో జరిగిన ఉన్నావ్ అత్యాచార ఘటనను ఆమె ప్రస్తావించారు. ఇలాంటి ఘటనల్లో బాధితులకు పోరాడే హక్కును రాజ్యాంగమే కల్పించిందన్నారు. ఈ సందర్భంగా అదానీ వ్యవహారంపై కాంగ్రెస్ ఎంపీ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. 'ఒక్కరిని కాపాడటం కోసం 142 కోట్ల మంది భారతీయుల ప్రయోజనాలను విస్మరిస్తున్నారు. సంపద, రోడ్లు, పోర్టులు, గనులు అన్నీ ఆయనకే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. ప్రజల తరఫున పోరాడే ప్రతిపక్షాల గళాన్ని అణచివేసేందుకు తప్పుడు కేసులు పెడుతున్నారని దుయ్యబట్టారు. దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేసి విపక్ష నేతలపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇతర దేశాలతో పోలిస్తే మన స్వాతంత్ర్య పోరాటం ప్రత్యేకమైనది. సత్యం, అహింస అనే పునాదులపైనే మనం పోరాడాం. మన స్వాతంత్ర్య ఉద్యమం ప్రజాస్వామ్య గళం. దాన్నుంచి ఉద్భవించినదే రాజ్యాంగం. ఇది కేవలం డాక్యుమెంట్ కాదు.. అంబేడ్కర్, మౌలానా ఆజాద్, రాజగోపాలచారి, నెహ్రూ వంటి ఎంతోమంది నేతలు ఎన్నో ఏళ్ల పాటు తమ జీవితాలను అంకితం చేసి దీన్ని రూపొందించారు. ప్రజా హక్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా



గళమెత్తే శక్తిని రాజ్యాంగం మనకు కల్పించింది. ఇది దేశ ప్రజలను కాపాడే 'సురక్షా కవచం'లా ఉంది. అయితే దీన్ని బద్దలుకొట్టేందుకు అధికార ఎన్డీయే ప్రభుత్వం ఎన్నో ప్రయత్నాలు చేసింది. గత పదేళ్లలో ఈ రక్షణ కవచాన్ని బలహీనపర్చింది. లేట్రల్ ఎంట్రీ, ప్రైవేటీకరణ వంటి చర్యలతో రిజర్వేషన్లను బలహీనపర్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ మెజార్టీ వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చాలని ఎన్డీయే భావించింది. అది జరగకపోవడంతో ఆ ప్రతిపాదనలపై వెనక్కి తగ్గింది. ఇది సంవిధాన్.. సంఘ్ రూల్ బుక్ కాదు' అని కాంగ్రెస్ ఎంపీ దుయ్యబట్టారు. కులగణన జరగాలని దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు.

# చేసే పనులన్నీ చేసి అధికారులను బలపశువు చేస్తున్నారు

- రేవంత్‌రెడ్డి నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోయింది
- రైతులంటే కాంగ్రెస్ గౌరవం లేదు : మాజీ మంత్రి కేటీఆర్

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 13:** రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి గౌరవం లేదని, అందుకే దాడులు, అక్రమ అరెస్టు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. భూమి ఇయ్యను అన్నందుకు గిరిజన రైతులను జైలులో పెట్టడం ఒకేనట.. జైలులో వారిని చిత్రహింసలు పెట్టడం ఒకేనట.. వారి కుటుంబసభ్యులను అర్ధరాత్రి ఇండ్ల మీద దాడిచేసి భయపెట్టడం, బెదిరించడం ఒకేనట.. నెల రోజులుగా వారికీ చెయ్యని నేరానికి బెయిల్ కూడా రాకుండా అడ్డుపడటం ఒకేనట.. గుండె జబ్బుతో ఉన్న పేషెంటుకు బేడీలు వేయించటం కూడా ఒకేనట అని కేటీఆర్ విమర్శించారు. చేసే దరిద్రపు పనులన్నీ రహస్యంగా చేయించి, ఇప్పుడు కెమెరాల ముందు దొరికిపోగానే అధికారులను బలిపశులను చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డిపై



మండిపడ్డారు. నీ నిజ స్వరూపం రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ తెలిసిపోయిందని తెలిపారు. ఇకనైనా క్షమాపణలు చెప్పి కేసులు రద్దు చేయాలని, రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనలో రిమాండ్ అయిన హీర్యానాయక్‌కు కంది జైలులోనే బుధవారం మధ్యాహ్నం స్వల్పంగా గుండెనొప్పి వచ్చింది. దీంతో జైలు వైద్యులు పరీక్షలు చేశారు. అక్కడే ఈసీజీ తీసి చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ వైద్యశాలకు తరలించారు. సంగారెడ్డి దవాఖానలో ఈసీజీ ఇతర పరీక్షలు చేసిన వైద్యులు మందులు రాసి పంపించారు. బుధవారం రాత్రి మరోమారు హీర్యానాయక్‌కు గుండెనొప్పి రావటంతో తిరిగి సంగారెడ్డి దవాఖానకే తీసుకురాగా వైద్యులు చికిత్స చేసి పంపించారు. గురువారం ఉదయం హీర్యానాయక్ గుండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. జైలు సిబ్బంది అతడిని అంబులెన్స్‌లో కాకుండా జైలు వాహనంలోనే చేతికి బేడీలు వేసి సంగారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తీసుకొచ్చారు. సూపరింటెండెంట్ డాక్టర్ అనిల్‌కుమార్ నేతృత్వంలో వైద్యులు అశోక్, మజీద్‌ఖాన్ ఈసీజీ, 2డీ ఈకో పరీక్షలు చేయగా ఆసమయంలోనూ రైతుకు బేడీలు తీయలేదు. పరీక్షలు ముగిసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం పంజాగుట్టలోని నిమ్స్‌కు తరలించాలని సూపరింటెండెంట్, వైద్యులు నిర్ణయం తీసుకున్నారు. హీర్యానాయక్ చాలారోజులుగా ఛాతి నొప్పితో బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు. 2డీ ఈకో పరీక్ష చేయగా గుండె బలహీనంగా ఉన్నట్టు గుర్తించామని చెప్పారు. సంగారెడ్డిలో కాథల్యాబ్ లేనందున నిమ్స్‌కు రిఫర్ చేయాలని నిర్ణయించినట్టు వివరించారు. అండర్ ట్రయల్‌లో ఉన్న ఖైదీలకు సంకెళ్లు వేయవద్దని గతంలో కోర్టులు చెప్పినా అవేమీ పట్టించుకోండా కంది సెంట్రల్ జైలు పోలీసులు హీర్యానాయక్‌కు సంకెళ్లు వేసి దవాఖానకు తరలించటం తీవ్ర విమర్శలకు దారితీసింది. జైలు అధికారుల తీరును గిరిజన, రైతు సంఘాలు తీవ్రంగా ఖండించాయి.

# హైడ్రాతో స్థానికుల్లో ఆందోళన

- చావులకు రేవంత్‌రెడ్డి బాధ్యుడు : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 13:** మూసీ పరివాహక ప్రాంతంలో కూల్చివేతల భయంతో ఆటో డ్రైవర్ రవీందర్ హఠాన్మరణం చెందిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ చావుకు కారణం నువ్వు.. నీ హైడ్రా బుల్డోజర్లు కారణం కాదా అని సీఎం రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. హైడ్రాతో పేదల్లో భయం నింపింది.. పేదల గూడులను కూల్చమన్నది నువ్వు కాదా అని నిలదీశారు. డీపీఆర్ లేదంటూనే ఇళ్ల మీద మార్కింగ్‌లు వేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది నువ్వు కాదా అని సీఎం రేవంత్‌రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. బుచ్చమ్మ అకాల మరణానికి బాధ్యుడివి నువ్వే.. రవీందర్ గుండెను ఆపింది నీ హైడ్రా బుల్డోజర్లే అని మండిపడ్డారు. అమాయకులను బలితీసుకుని.. వారి బతుకులను ఛిద్రం చేసి, వాళ్ల కుటుంబాలను చిన్నాభిన్నం చేసి, వారి గుండెలను ఆపేసిందన్నారు. తన ఇంటిని కూల్చివేస్తారని దిగులు చెందిన ఆటోడ్రైవర్ గుండెపోటుతో మృతి చెందిన ఘటన రామంతాపూర్‌లో చోటు చేసుకున్నది. బాధితుల కథనం ప్రకారం.. రామంతాపూర్ లక్ష్మీనారాయణకాలనీకి చెందిన రవీందర్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మూసీ కూల్చివేతల్లో భాగంగా తమ ఇంటిని కోల్పోతామని కొద్దిరోజులుగా దిగాలుగా ఉన్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. రోజూ మాదిరిగానే గురువారం నాగోల్ నుంచి ఇంటికి వస్తుండగా గుండెపోటు రావడంతో రవీందర్ మృతిచెందాడు. తన ఇంటిని కూల్చివేస్తారనే ఆవేదనతోనే మరణించినట్టు కుటుంబసభ్యులు పేర్కొంటున్నారు. ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గుండెపోటుతో రవీందర్ మృతి చెందిన విషయం సోషల్ మీడియాతోపాటు స్థానిక గ్రూపుల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది.

# మాజీ ఎమ్మెల్యేతో సహా నలుగురికి ఈడీ నోటీసులు



**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 13:** భూదాన్ భూముల వ్యవహారంలో ఓ మాజీ ఎమ్మెల్యే సహా నలుగురుకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 16న విచారణకు రావాలంటూ అందులో పేర్కొంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీనియర్ ఐఏఎస్ అధికారి అమోయ్‌కుమార్‌ను ఈడీ ఇప్పటికే విచారించిన విషయం తెలిసిందే. తాజాగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యేతోపాటు వంశీరాం బిల్డర్స్ సుబ్బారెడ్డి, మరో ఇద్దరికి నోటీసులు ఇచ్చింది. ఐఏఎస్ అమోయ్‌కుమార్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పిగ్లీపూర్ రెవెన్యూ పరిధిలోని 17వ సర్వే నంబర్‌లో 386 ఎకరాల ప్రభుత్వ భూమిలో కొంత అన్యాక్రాంతమైనట్టు ఆరోపణలు వచ్చాయి. ఇదే సర్వేనంబర్‌లోని ప్రైవేట్ భూమి 26 ఎకరాల్లో మెరుగు గోపాల్ యాదవ్ వెంచర్ వేసి సీలింగ్ ల్యాండ్‌ను కూడా కలుపుకున్నాడు. అయితే తమ భూమిలో గోపాల్ యాదవ్ వెంచర్ వేశాడని పలువురు రైతులు ఆరోపిస్తూ అప్పటి కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. తాతల కాలం నుంచి సాగుచేసుకుంటున్నామని, తమ పేరిట పట్టాలు ఉన్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లినా ఆయన పట్టించుకోలేదు. దీనిపై మీడియాలో కథనాలు రావడంతో ఈ వ్యవహారంపై నిగ్గుతేల్చేందుకు ఈడీ రంగంలోకి దిగింది.

# డిసెంబర్ 19 ఇందిరాపార్క్ వద్ద
# ధర్నాను జయప్రదం చేయండి

● గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 13:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రెండో విడత గొర్ల పంపిణీ చేస్తానని ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిసెంబర్ 19న ఇందిరాపార్క్ వద్ద గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపిఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నాను గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని జీఎంపిఎస్ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల కేంద్రంలోని జీఎంపిఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అశోక్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మొదటి విడత పంపిణీ చేసి రెండో విడత పంపిణీ చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గొల్ల కురుమలు అధిక



మెజారిటీతో గెలిపించుకున్నారని ఎన్నికల హామీగా రెండో విడత పంపిణీ చేస్తానని చెప్పి ఏడాది గడిచినా కూడా నేటికీ రెండో విడత గొర్ల పంపిణీ చేయకుండా గొల్ల కురుమలను విస్మరించిందని విమర్శించారు. గత ప్రభుత్వమే విస్మరించిందని ఈ ప్రభుత్వాన్ని గెలిపిస్తే దొందూ దదే అన్న తీరుగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు ఉందని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండో విడత గొర్రెల పంపిణీగా లబ్ధిదారుల వ్యక్తిగత అకౌంట్లోకి 2 లక్షల రూపాయల నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో ప్రజాభవన్ ముట్టడి చేయడానికి కూడా వెనకాడబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మహబూబాబాద్ జిల్లాలోని గ్రామాల సొసైటీ అధ్యక్షులు గొర్ల కాపర్లు గొల్ల కురుమలు డిసెంబర్ 19న ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాను అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జీఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన యాకయ్య, తొర్రూరు మండల అధ్యక్షులు ఎద్దు ఐలయ్య, జీఎంపిఎస్ నాయకులు చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, గజ్జి యాకయ్య, బొమ్మసాని అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిష్య శిరోమణి అవార్డును అందుకున్న రేబెల్లి సాంబశివ





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 13:** మహబూబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన రేబెల్లి సాంబశివ జ్యోతిష్య శిక్షణ విజవంతంగా పూర్తి చేశారు వారి అద్భుతమైన ప్రతిభకు గాను జోతిష్య శిరోమణి అవార్డు ఎన్ ఎస్ లైవ్ అస్ట్రో ఫౌండర్ నరసింహ స్వామి మరియు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రధాన అర్చకులు ముఖ్య అతిథి రంగాచారి మహతి ఆడిటోరియంలో డిసెంబర్ 11 బుధవారం రోజున ఏర్పాటు చేసిన అవార్డు ప్రధానోత్సవ సెరెమోనీ కార్యక్రమంలో రేబెల్లి సాంబశివకు ప్రశంసాపత్రం అందజేసి శాలువాతో సత్కరించారు. ఎన్ఎస్ లైవ్ అస్ట్రో సంస్థ వ్యవస్థాపకులకు గురువులకు రెబల్లి సాంబశివ ధన్యవాదాలు తెలిపారు. జోతిష్య శిరోమణి అవార్డు అందుకున్న రేబెల్లి సాంబశివకు తొర్రూర్ పట్టణ ప్రజలు స్నేహితులు శ్రేయోభిలషులు బంధుమిత్రులు అభినందించారు.

# ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలి

● పార్టీ నాయకులందరూ క్షేత్రస్థాయిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలి ● పాలకుర్తి మండల స్థాయి సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) డిసెంబర్ 13:** ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన అందరికీ అందే విధంగా కృషి చేయాలి అని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి మండలంలోని, వివిధ గ్రామాల నాయకులతో కలిసి మండల స్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నిఈ సందర్భంగా ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డీ మాట్లాడుతూ..పార్టీ నాయకులందరూ క్షేత్రస్థాయిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనే విధంగా కార్యకర్తల ప్రోత్సహించాలని,పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు తగిన గుర్తింపు గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత అందరి పైన ఉందని



అన్నారు,కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికి తగిన గుర్తింపు ఉంటుందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో అందరూ సమన్వయంతో పని చేసి పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలనీ తెలిపారు,ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ చైర్మన్ లు అనుమాండ్ల తిరుపతి రెడ్డి, మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సీనియర్ రాఘవరావు, ముఖ్య



నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# దేవాలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు

● ధాత కాంగ్రెస్ నాయకుడు చేగురి రాజేందర్ రెడ్డి ● షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ అభినందిస్తూ శాలువాతో సన్మానించారు




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్13:** రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ నియోజకవర్గం లోని చటాన్ పల్లి లోని హనుమాన్ దేవాలయంతో పాటు పోచమ్మ ఆలయంలో సిసి కెమెరాలను మున్సిపల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చేగురి రాజేందర్ రెడ్డి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ పట్టణ సీఐ విజయ్ కుమార్ రాజేందర్ రెడ్డి ని అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్నయ్య, అర్జున్ లక్ష్మణ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించండి

● ఇందిరమ్మ ఇండ్ల సర్వే అవగాహన సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్13:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం ఎంపీడీఓ సమావేశ మందిరంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే అవగాహన సదస్సుకు షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల సర్వే ను పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామంలో అధికారులు సర్వే చేస్తున్న క్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల యొక్క సూచనలను, గ్రామ పెద్దలకు సూచనలను, సలహాలను పరిగణలోకి తీసుకొని సర్వే చేస్తే గ్రామాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవానికి ఇండ్లు దక్కేటట్టు ప్రణాళిక బద్ధంగా నిష్పక్షపాతంగా సర్వే చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, ఫరూఖ్ నగర్ మండల ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, ఎంపీడీవోలు ఎంపీఓలు ,హౌసింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కార్యదర్శిలు పాల్గొన్నారు.



# డిసెంబర్ 22న 'కాకతీ' కదన భేరి

● సీపీఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ




**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 13:** హన్మకొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల్ శ్రీకాంత్ ల చే రంగం పేట ప్రాథమికోన్నత పాఠశాల లో డిసెంబర్ 22న, వరంగల్ లో జరగనున్న కాకతీ కదనభేరి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ మాట్లాడుతూ ఇటీవల కేంద్ర మంత్రి వర్గం యూపీఎస్ విధానం ను ఆమోదం తెలపిందని, ఏప్రిల్ 1 2025 నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేయనున్న ఏకీకృత పెన్షన్ విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ డిసెంబర్ 22న ఉద్యోగ ఉపాధ్యాయుల తో వరంగల్ జిల్లా కేంద్రంగా భారీ బహిరంగ సభ ఉంటుందని తెలిపారు.ఈ ఏకీకృత పెన్షన్ విధానం అనేది కేవలం ఉద్యోగులను మోసగించి,కార్పొరేట్ల కడుపు నింపడానికి వచ్చింది తప్ప ఉద్యోగి కుటుంబానికి సామాజిక భద్రత చేకూర్చే పథకం కాదని దీన్ని తీవ్రంగా ప్రతిఘటించాల్సిన సమయం ఆసన్నమైనదని స్థిత ప్రజ్ఞ తెలిపారు. సంఘ సభ్యత్వ నమోదు ప్రారంభించారు.అందరూ ఉద్యోగ ఉపాధ్యాయులు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జీవన్ కుమార్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు లింగమూర్తి, బుచ్చన్న, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మల్లికార్జున్, ఆఫ్జల్, కొండ శ్రీనివాస్, లక్ష్మమ్మూర్తి, రవీందర్ రెడ్డి, దిల్షాన్, శివ కోటి, రాజేందర్, నర్సమ్మ, సరళ రాణి, అశ్విని, రాజు మొదలగు వారు పాల్గొన్నారు.

# నూతన గృహప్రవేశానికి హాజరైన పీసీసీ సభ్యులు, సొంటి రెడ్డి

**తొలిఅక్షరం/ నెక్కొండ, డిసెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకుడు పున్నం శ్రావణ్ రెడ్డి హనుమకొండలో నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పూర్తి

● రాష్ట్రంలో 580 ఇందిరమ్మ ఇళ్ల నమూనా నిర్మాణాలు ● ఇళ్ళ నిర్మాణం పురోగతి వివరాలు యాప్ లో నమోదు ● డిసెంబర్ చివరి వరకు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి ● రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం ● కూసుమంచి పర్యటనలో మంత్రి - పొంగులేటి





**తొలి అక్షరం/ఖమ్మం బ్యూరో,డిసెంబర్ 13:** రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్లు, టార్పాలిన్ కవర్ ఇళ్లు ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ది చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి కూసుమంచి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు.గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చుని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని మంత్రి తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఎటువంటి ఇబ్బంది రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్ర్కూటిని పూర్తయిందని, మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీ లకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ డెత్ సర్టిఫికెట్‌తో ఇట్టి స్థలం కాజేయాలని యత్నం

● బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్లు చిత్రీకరణ ● హైదరాబాద్‌కు చెందిన ముఠాను అరెస్టు చేసిన షాద్నగర్ పోలీసులు ● సబ్ రిజిస్టర్ పాత్రపై విచారణ




**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్13:** బ్రతికున్న వ్యక్తిని చనిపోయినట్టు చిత్రీకరించి తప్పుడు పత్రాలతో ఇంటి స్థలాన్ని కాజేయాలని ప్రయత్నించిన ముఠాలోని ఇద్దరు వ్యక్తులను షాద్నగర్ పట్టణ పోలీసులు అరెస్టు చేశారు, ఒకరు పరారీలో ఉన్నట్లు తెలిపారు. షాద్నగర్ పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఫిర్యాదురాలు బీహార్ రాష్ట్రానికి చెందిన కిరణ్ తివారి, తన భర్త అయిన దీపక్ తివారి మరియు కొడుకులతో కలిసి షాద్నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీ నివాసం ఉంటూ ఫ్యాక్టరీలో పని చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని, 2013 వ సంవత్సరంలో కమ్మదనం గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 115, 117, 118 లో బిల్డింగ్ బ్లాక్ ప్రాజెక్టు ఇండియా లిమిటెడ్ వెంచర్ నందు 133 గజాలు గల ప్లాట్ నెంబర్ 1297 కొనుక్కున్నట్లు తెలిపారు. అట్టి ప్లాట్ ను హైదరాబాద్ కు చెందిన గోపాల్ గోపేశ్వర్ అని ఇద్దరు వ్యక్తులు ఖరీదు దారు కిరణ్ తివారి చనిపోయినట్లు తప్పుడు డెత్ సర్టిఫికెట్ సృష్టించి, కిరణ్ తివారి భర్త దీపక్ తివారి ఆస్తులకు వారసుడని, తప్పుడు లీగల్ హెయిర్ సర్టిఫికెట్ సృష్టించి, ఆన్లైన్లో లింక్ డాక్యుమెంట్ మిస్ అయినట్లు మీ సేవలో అప్లై చేసుకున్న రిసిప్ట్ తీసుకొని, ఆ రిసిప్ట్ సహాయంతో అశోక్ఏటిల్లు అని వ్యక్తిని కిరణ్ తివారి భర్త ఆయన దీపక్ తివారికి మారు మనిషిగా పెట్టి ఈ కేసులో మొదటి నిందితుడైన గోపాల్ అనే వ్యక్తి పేరు మీద 2021 సంవత్సరంలో రిజిస్టర్ సేల్ చేయడం జరిగిందని తెలిపారు. అట్టి సెల్ లీడ్ చేసిన డాక్యుమెంట్ రైటర్ విజయ్, సాక్షులు చార్మినార్ యాకుత్పురాకు చెందిన అబ్దుల్ జలీల్, రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం బోనగిరి పల్లి గ్రామానికి చెందిన లింగాల విజయ్,, మరియు అప్పటి ఎస్ ఆర్ ఓ సతీష్ పాత్ర పై ఫిర్యాదురాలు అనుమానం వ్యక్తం చేసినట్లు తెలిపారు. వీరి పాత్రలపై విచారణ జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే నిందితుడైన గోపాల్ తన ముఠాకి చెందిన గోపేశ్వర్ అనే వ్యక్తి పేరు పైకి పై ప్లాటును 2022 సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేసినాడని తెలిపారు. ఇలా తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి ఫిర్యాదురాలు కిరణ్ తివారి యొక్క ఆస్తిని కాల్ చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిసి ఫిర్యాదురాలు షాద్నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా క్రైమ్ నెంబర్ 541/2023 గా, 419,420, 467, 468, 471 ఐపిసి సెక్షన్ల కింద సెప్టెంబర్ 2023 వ సంవత్సరంలో కేసు నమోదు చేసినట్టుగా, తదుపరి కేసు దర్యాప్తు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ విజయ్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉమెన్ సుశీలలు డిసెంబర్ 5 2024 రోజున మొదటి ముద్దాయి గోపాల్ ను అరెస్టు చేసి కస్టడీకి తీసుకొని, మూడవ ముద్దాయి అయిన గోపేశ్వర్ ను డిసెంబర్ 12 2024 రోజున అరెస్టు చేసి రిమాండ్ తరలించడం జరిగింది అని తెలిపారు. ఈ కేసును చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను అభినందించి, వారికి పై అధికారుల ద్వారా తగిన రివార్డులు ఇవ్వడం జరుగుతుందని పోలీసు శాఖ తెలిపింది.

# రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు రామప్ప విద్యార్థుల ఎంపిక

**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 13:** వరంగల్ జిల్లాలోని 4వ, తెలంగాణ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ బేస్ బాల్ ఛాంపియన్ షిప్ ఫర్ మెన్ ఈ నెల మహబూబాబాద్, ఎన్టీఆర్ స్టేడియం లో జరగబోయే 4వ, తెలంగాణ అంతర్జిల్లా బేస్ బాల్ ఛాంపియన్ షిప్ హన్మకొండ, భూపాలపల్లి జిల్లా జట్టుకు దినేష్, జ్ఞానేశ్వర్, సాయిచరణ్, రాకేష్, విక్రమ్, సామ్యూల్, సృజన్, అధిత్,గణేష్,ఈ నెల 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే సీనియర్ ఇంటర్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని కళాశాల డైరెక్టర్ కర్ణాకర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ కోచ్ కమల్, వైస్ ప్రిన్సిపాల్ తిరుపతి, ఎవో సతీష్, జోనల్ మేనేజర్ పూర్ణ చందర్ గౌడ్ అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కర్ణాకర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక అవడం గర్వంగా ఉందని, ఇంటర్ విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్న ఏకైక కళాశాల అని అన్నారు.




# అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకనే శరణమయ్యప్ప

- అయ్యప్ప స్వాముల అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్13:** కార్తీక మాసంలో 41 రోజులపాటు కఠోర దీక్షతో, అయ్యప్ప స్వామి మాలలు వేసుకుని, మండలం పాటు ప్రతిరోజు ప్రతిక్షణం అయ్యప్ప నామస్మరణలో మునిగి, రోజు కేవలం ఒక్క పూట ఆహారంతో స్వామిని సేవించే అయ్యప్ప భక్తులకు అన్న ప్రసాద వితరణ చేయడం చాలా అదృష్టం అని భావిస్తారు. అలాంటి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఈరోజు శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందుటి నరేందర్ ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొన్నారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డిని అయ్యప్ప స్వామి భక్త సమాజం సాదరంగా ఆహ్వానించి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి కౌన్సిలర్లు యుగేందర్, నందిష్, శ్రీనివాస్ గౌడ్, పిల్లి శేఖర్, మాధురి నందకిషోర్, వెంకట్రాంరెడ్డి, ప్రతాప్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎజాజ్.అడ్డు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పిఏసిఎస్ చైర్మన్



**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన లకావత్ అజయ్ కుమార్-యామిని ల రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నవ యువ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన, నెక్కొండ పిఏసిఎస్ చైర్మన్ మారం రాము, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రామారపు వీరస్వామి, కొయ్యడి శ్రీనివాస్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

**తొలి అక్షరం/నర్సింహులపేట డిసెంబర్ 13:** నర్సింహులపేటకు చెందిన మిరియాల విష్ణు ఇటీవల నర్సంపేట చెరువు కట్ట మీదుగా కారు ప్రయాణం చేస్తుండగా కారు చెరువు వద్ద అదుపు తప్పి చెరువులోకి దోసుకొని వెళ్లి కారు మునిగిపోయి మరణించిన విష్ణు తండ్రిగారైన మాజీ దేవస్థానం చైర్మన్.మిరియాల వెంకన్న మరియు కుటుంబ సభ్యులను ఓదార్చిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ వైస్ ఎంపీపీ జాతు దేవేందర్ మండల మాజీ యూత్ ప్రెసిడెంట్ బండి రమేష్ నరసింహుల పేట గ్రామ పార్టీ అధ్యక్షులు కొండబత్తిని జగదీశ్వర్ మాజీ ఉప సర్పంచ్.కర్ల నాగన్న నరసింహారెడ్డి అలవాల నవీన్ భారీ లింగన్న మూడవ వెంకన్న కొత్త రవీందర్ రెడ్డి డి రాము ఆ కుటుంబాన్ని పరామర్శించారు.



# డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలి

- జర్నలిస్టుల సమస్యలపై కలెక్టర్ కు ,డీపీఆర్ఓకు వినతి పత్రం అందజేత...
- డిఎంజెయూ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్..
- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్..





**తొలి అక్షరం/నెల్లికుదురు, (మహబూబాబాద్ )డిసెంబర్ 13:** డిజిటల్ మీడియా జర్నలిస్టుల కు చట్టబద్ధత కల్పించాలని డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ అన్నారు. శుక్రవారం డి ఎం జె యూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్, డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ ప్రధాన కార్యదర్శి చంద శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్ సయుక్త సమావేశాల్లో వారు మాట్లాడుతూ,డిజిటల్ మీడియా జర్నలిస్టులకు సామాజిక భద్రత కొరవడిందని ఆవేదన వ్యక్తం చేస్తూ,అంతే కాకుండా ప్రభుత్వం నుండి ఆదరణ కూడా కరువైందని,నేడున్న పరిస్థితుల రీత్యా డిజిటల్ మీడియా జర్నలిస్టులు వార్తలను సేకరించి ఎప్పటికప్పుడు క్షణాలలో డిజిటల్ మీడియా ద్వారా ప్రజలకు సమాచారాన్ని చెరవేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న జర్నలిస్టులు చాలా మంది తెలంగాణ ఉద్యమ వార్తలను కవరేజ్ చేసిన వాళ్ళే, హక్కుల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ పనిచేస్తుందన్నారు. ఐక్యత, ఆచరణ నినాదంతో రెండు తెలుగు రాష్ట్రాల లో డిజిటల్ మీడియా ముందుకు పోతుందని తెలిపారు. కాబట్టి ప్రభుత్వం డిజిటల్ మీడియాకు చట్టబద్ధత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. డిజిటల్ మీడియాలో పనిచేస్తున్న వారిని జర్నలిస్టులుగా గుర్తించాలన్నారు. డిజిటల్ మీడియా జర్నలిస్టుల పిల్లలకు అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రైవేటు విద్యా సంస్థలలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. అలాగే అక్రిడేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఇండ్ల స్థలాలు కేటాయించాలన్నారు. సామాజిక భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. సమస్యల సాధనకోసం డిజిటల్ మీడియా జర్నలిస్టులు డి ఎం జె యూ యూనియన్ కృషి చేస్తుందన్నారు.సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఎం జె యూ జిల్లా నాయకులు కల్లూరు ప్రభాకర్, పోరండ్ల లక్ష్మయ్య, బండారి పవన్, మాదాసి మహేష్, నక్క హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# 17న "చలో హైదరాబాద్" పంచాయతీ ఉద్యోగ కార్మికులు జయప్రదం చేయండి




**తొలిఅక్షరం/నెక్కొండ, డిసెంబర్ 13:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నెక్కొండ మండల అధ్యక్షులు భూక్య, నరేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ గ్రామ పంచాయతి ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ చాగంటి వెంకటయ్య, మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు గత నాలుగు నుండి ఆరు నెలల వరకు రాష్ట్రవ్యాప్తంగా మరికొన్ని జిల్లాలో పది నెలల వరకు వేతనాలు లేకుండా పస్తులుండి పనులు చేస్తున్నారని, అప్పుల పాలవుతున్నారని, ఈ ప్రభుత్వంకు వేతనాల బకాయిపై రాష్ట్ర వ్యాప్తంగా అనేకమార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని, రాష్ట్రంలో ఇప్పటివరకు మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల పంచాయతీ కార్మికులు ట్రాక్టర్ నడుపుతూ కరెంటు పనులు చేస్తూ 186 మంది చనిపోయారని, వారికి ఇన్సూరెన్స్ సౌకర్యం గాని, ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం గానీ, ఎటువంటి నోచుకోకుండా, దిక్కు లేకుండా చనిపోయిన కుటుంబాలు వీధిన పడ్డాయని, పంచాయితీ ఉద్యోగ కార్మికులు గ్రామాలలో పారిశుధ్యం మంచినీటి సరఫరా విద్యుత్ సరఫరా, డెంగ్యూ, మలేరియా కరోనా, వంటి విపత్కర పరిస్థితిలో కూడా ప్రతినిత్యం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేస్తున్నారని,40 సంవత్సరాలుగా వివిధ పంచాయతీలలో పనిచేస్తున్న పర్మినెంట్ చేసిన ప్రభుత్వమే లేదని, పాలకులు వస్తున్నారు, పోతున్నారు తప్ప మా సమస్యలు పరిష్కారం కావడం లేదని, ప్రభుత్వ పాలకులు పంచాయితీ సిబ్బంది పట్ల వివక్షత చూపుతున్నారని మేము గ్రామాలలో ప్రజల ఆరోగ్యాల సౌకర్యాల కోసం పనిచేస్తున్నామని గత ప్రభుత్వం తీసుకొచ్చిన మల్టీపర్పస్ వర్కర్ విధానం జీవో నెంబర్ 51 ద్వారా పడుతున్న ఇబ్బందులపై గత అసెంబ్లీలో 21 మంది ఎమ్మెల్యేలు మాట్లాడిన ఏ ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని, గత ప్రభుత్వ విధానాలని ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని,ప్రజలలో మార్పు కావాలని, కోరుతున్నది.కానీ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని గ్రామపంచాయతీ కార్మికులకు కట్టు బానిసలుగా చేసే మెడకు ఉరితాడుగా ఉన్న మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయమని,51 జీవో సవరించాలని, రాష్ట్రములో బకాయిపడిన వేతనాలను చెల్లిస్తూ ప్రత్యేక గ్రాంట్ ను కేటాయించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కారోబార్ బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక స్టేటస్ కల్పించాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల వరకు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు చెల్లించాలని, పీఎఫ్ ఈఎస్ఐ తదిత సౌకర్యాలు కల్పించాలని,పర్మినెంట్ చేయాలని కనీస వేతనాలు అమలు చేయాలని, కోరుతూ ఈ నెల 17న, చలో హైదరాబాద్ కార్యక్రమం ఇందిరా పార్కులో నిర్వహిస్తున్నామని రాష్ట్రంలోని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు కారోబార్ బిల్ కలెక్టర్ స్లీపర్ పంప్ ఆపరేటర్ ,ఎలక్ట్రిషన్,అటెండర్ తదితరులందరూ హాజరై విజయవంతం చేయవలసినదిగా కోరుతున్నాం.ఈదునూరి సాయిలు మేర్గు మదర్. సింగారపు యాకయ్య,బస్కే శ్రీను, కనకం కృష్ణ,సింగం ఉపేంద్ర,సింగం హైమా,జన్ను సూరమ్మ, ఎస్ కర్ణాకర్, ఎస్ స్వామి,ఈ హరీష్, జే సబిత, నాగమ్మ,పున్నం నాగేష్,ప్రవీణ్ . తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఆర్థిక సంక్షోభంలోను ప్రజా ప్రభుత్వంలో అర్హులకు ఆగని పథకాలు
- ఒకే రోజు రూ.1.36 కోట్ల చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే నాయిని

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధిపి.సైదులు),డిసెంబర్13:** గత పదేళ్లలో రాష్ట్రాన్ని అప్పులో ఉబిలో నెట్టి రాష్ట్రాన్ని దివాళా తీసారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు.శుక్రవారం అంబేద్కర్ భవన్ లో హనుమకొండ మండలానికి సంబదించిన 106మంది రూ.10612296 ల కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను 75మంది లబ్ధిదారులకు రూ. 2999500 ల ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు చెక్కులను పంపిణి చేశారు.అర్హులైన ప్రతి లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే తెలిపారు.గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చాలా పథకాల్లో తమ రాజకీయ లబ్ది కొరకు అమలు చేశారాని ఎమ్మెల్యే నాయిని మండిపడ్డారు.ఏడాది పాలనలో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తున్నామని అన్నారు.ఒకే రోజు దాదాపు రూ.1కోటి 36 లక్షల పై చిలుకు చెక్కులను అందిచడంచాలా సంతోషంగా ఉందన్నారు.సంక్షేమ పథకాల అమలులో ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వొద్దని సభ ముఖంగా ఎమ్మెల్యే తెలిపారు. ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# నేడు జాతీయ మెగా లోక్ అదాలత్

- రాజీయే రాజమార్గం
- లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి: ఎస్సై సురేష్



**తొలి అక్షరం /నరసింహుల పేట డిసెంబర్ 13:** 14న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ ఆదేశాల మేరకు స్థానికఎస్సై మాలోత్ సురేష్ తొలి అక్షరంతో శుక్రవారం తెలిపారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14న జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్నందున రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ మొదలగు కేసుల్లో కక్షిదారులు రాజీ పడే అవకాశం ఉంటుంది అని తెలిపినారు. రాజీయే రాజ మార్గమన్నారు. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథాచేసుకోవద్దన్నారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.జిల్లా లోని పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్ లు మరియు ఇతర పోలీస్ సిబ్బంది రాజీ పడ్డ దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించడం జరుగుతుంది. కావున ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు పోలీస్ అధికారులకు సంప్రదించాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుంది అని ఎస్సై తెలియజేయడం జరిగింది.

# మోడల్ స్కూల్లో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం

- హెల్త్ కార్డులు మంజూరు చేయాలి





**తొలి అక్షరం/నరసింహుల పేట డిసెంబర్ 13:** మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల అపరిష్కృతంగా ఉన్న సమస్యల సాధనకై భోజన విరామం సమయంలో నిరసన కార్యక్రమం.గత దశాబ్ద కాలంగా ఉన్న ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు PMTA-TS రాష్ట్ర అధ్యక్షులు తరాల జగదీష్ పిలుపుమేరకు ఈరోజు భోజన విరామ సమయంలో మోడల్ స్కూల్ నరసింహులపేట ఉపాధ్యాయులు 010 పద్దు ద్వారా జీతాలు, నోషనల్ సర్వీస్ సాధన,PGTలకు JL అప్ గ్రేడేషన్, హెల్త్ కార్డు మంజూరు చేయాలని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ వెంకట కృష్ణారెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు చిట్టి ఆనంద రెడ్డితో కలిసి, కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే..

**తొలి అక్షరం/ఇల్లంతకుంట, డిసెంబర్ 14 :** మానకొండూర్ నియోజకవర్గం ఇల్లంతకుంట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టి ఆనందరెడ్డి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు...



**తొలి అక్షరం/శంకరపట్నం, డిసెంబర్ 14 :** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.మొలంగూర్ గ్రామంలో మూడు పాఠశాలలకు కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి 11 లక్షల పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. పాఠశాలలో భోజనశాలను పరిశీలించి విద్యార్థులకు రుచికరమైన భోజనం వడ్డించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, కొత్తగట్టు మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నేరేళ్ల సంతోష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయపడ్డ టీవీ౯ జర్నలిస్ట్‌కు పరామర్శించిన పలు యూనియన్ నాయకులు..

**తొలి అక్షరం/హైదరాబాద్, డిసెంబర్ 14:** మోహన్ బాబు దాడిలో గాయపడిన టీవీ–9 జర్నలిస్టు, మిత్రుడు రంజిత్‌ను హైదరాబాద్‌లోని సోమాజిగూడ యశోద ఆస్పత్రిలో పరామర్శిస్తున్న (TWJF) ప్రధాన కార్యదర్శి బి బసవపున్నయ్య, ఉపాధ్యక్షులు రాజశేఖర్,(HUJ)అధ్యక్షులుబి.అరుణ్‌కుమార్ తదితరులు.



# మాజీ మంత్రి ఎర్రబెల్లి చేసిన అభివృద్ధి పనులు ఓర్వలేక శిలాఫలకం ధ్వంసం

**• బిఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షులు పసునూరి నవీన్**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్13:** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి పనులు ఓర్వలేక శిలాఫలకం ధ్వంసం చేశారని బిఆర్ఎస్ పాలకుర్తి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ మండిపడ్డారు.ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ...పాలకుర్తి మండలం కిష్టపురం తండాలో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు కోట్లల్లో అనేక అభివృద్ధి పనులు చేసిన అటువంటి శిలాఫలకాన్ని ఓర్వలేక ధ్వంసం చేయడం సమంజసం కాదన్నారు.భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు శిలాఫలకం ని ధ్వంసం చేశారు గాని తను చేసిన అభివృద్ధి పనులు పాలకుర్తి ప్రజల గుండెల్లోనే ఉంటారని భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి రైతు సహకార సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి,భారత రాష్ట్ర సమితి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,పాలకుర్తి రైతు



సహకార సొసైటీ వైస్ చైర్మన్ కారు పోతుల వేణు గౌడ్,భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకులు జరుపుల బాలు నాయక్,పాలకుర్తి పట్టణ అధ్యక్షులు కడుగుల కరుణాకర్ రెడ్డి,భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షులు బోడ గోవర్ధన్ నాయక్,భారత రాష్ట్ర సమితి జిల్లా యువజన నాయకులు బానోత్ మహేందర్ నాయక్,భారత రాష్ట్ర సమితి మండల యువజన నాయకులు లాకావత్ నాగరాజు నాయక్,భారత రాష్ట్ర సమితి మండల యువ నాయకులు లాకావత్ వెంకట్ నాయక్,భారత రాష్ట్ర సమితి పాలకుర్తి మండల నాయకులు ఒంటెల మహేందర్ రెడ్డి,భారత రాష్ట్ర సమితి పాలకుర్తి మండల నాయకులు నక్క నాగయ్య, భారత రాష్ట్ర సమితి మండల నాయకులు కారుపోతుల వెంకటయ్య,భారత రాష్ట్ర సమితి మండల నాయకులు పొన్నం యాకయ్య,భారత రాష్ట్ర సమితి మండల నాయకులు బానోతు సుందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలను పకడ్బందీగా నిర్వహించాలి: ఎమ్మెల్యే నాయిని

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్13:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 2024 క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని శుక్రవారం హనుమకొండ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై క్రైస్తవ పాస్టర్లు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ....క్రిస్మస్ వేడుకల కోసం తగిన ఏర్పాట్లను ప్రణాళికాబద్ధంగా రూపొందించుకోవాలన్నారు.క్రిస్మస్ పండుగను ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా శాంతియుతంగా జరుపుకోవాలని, పండుగను



ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పకడ్బందీగా అనుసరించాలని సూచించారు.క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని హనుమకొండ,కాజీపేట మండలాలకు వేడుకల నిర్వహణకు రూ.2 లక్షలను మంజూరు చేసినట్లు తెలిపారు.అనంతరం పాస్టర్స్ మత ప్రబోధకులతో కలిసి కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మురళీదర్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీఓ లు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ,అన్ని మండలాల తహసీల్దార్ లు,క్రైస్తవ పాస్టర్లు,ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపారసంస్థల సమస్యను సమర్ధంగా పరిష్కరించిన ఎమ్మెల్యే నాయినికి తులాభారం

**• ఏమ్మెల్యే నాయిని కి తులాభారం వేసి కృతజ్ఞత భావాన్ని చాటుకున్న వ్యాపార వర్గాలు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్13:** ఎమ్మెల్యేగా గెలిచిన తొలి ఏడాదిలోనే హనుమకొండ పట్టణంలో చౌరస్తాలో వ్యాపార వర్గాలకు సమస్యాత్మకంగా మారిన సిపి రెడ్డి కాంప్లెక్స్ వంతెనను పరిష్కరించిన సందర్భంగా సిపి రెడ్డి కాంప్లెక్స్ వ్యాపార వర్గాల నాయకులు అందరూ కృతజ్ఞత భావాన్ని తెలుపుతూ గౌరవ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కి లడ్డూ,ఆపిల్ పండ్లతో తులాభారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ... వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో గెలిచిన ఎమ్మెల్యే గా నిత్యం ప్రజల సమస్యలే పరిష్కారంగా,వారి అభివృద్దే నా ధ్యేయంగా ముందుకు వెళ్తానని



తెలిపారు.చౌరస్తాలో సంస్యాత్మకంగా ఉన్న ఇనుప వంతెన పై అసాంఘిక కార్యకలాపాలు జరుతున్న క్రమంలో తీసేయాలని నిర్ణయించుకున్న అని అన్నారు.రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ కార్యక్రమం నా జీవితంలో ఒక కీలక ఘట్టం అని అన్నారు.ప్రజల సహకారం,అధికారుల సమన్వయం, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ



నాయకత్వంలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపి రెడ్డి కాంప్లెక్స్ అధ్యక్షుడు తంగళ్లపల్లి గిరిధర్,ప్రముఖ వ్యాపారవేత్త బజ్జూరి వైకుంఠం,అసోసియేషన్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నేతలను సన్మానించిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),డిసెంబర్13:** ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించి, అధ్యక్షులుగా గంగుల రణధీర్ రెడ్డి, ఉపాధ్య క్షులుగా అక్కల ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ప్రదీప్ ధర్మసాగర్, మండల ఉపాధ్యక్షులుగా నరేందర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ని, యూత్ అధ్యక్ష కార్యదర్శుల తో పాటు, టీం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.యూత్ కాంగ్రెస్ నేతలను చైర్మన్ జంగా రాఘవరెడ్డి శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గంగుల శ్రీనువాస్ రెడ్డి, కృష్ణ, బోయిని కుమార్ యాదవ్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కత్తుల కవిత తదితరులు పాల్గొన్నారు.





## మెట్ పల్లి నూతన ఎస్సైగా కిరణ్ కుమార్



**తొలి అక్షరం/కోరుట్ల డిసెంబర్ 13:** మెట్ పల్లి నూతన ఎస్సైగా పి. కిరణ్ కుమార్ నియమితులయ్యా రు.ఈ మేరకు ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.మల్లాపూర్ ఎస్సైగా ఉన్న ఆయనను బదిలీ చేసి మెట్‌పల్లి ఎస్సైగా ని యమించారు. ఇదివరకు మెట్ పల్లి ఎస్సైగా ఉన్న ఎం చిరం జీవి నిజామాబాద్ జిల్లా నంది పేట కు బదిలీ అయిన విషయం తెలిసిందే.

## నూతనంగా నిర్మిస్తున్న ఆలయాలను పరిశీలించిన సుజిత్ రావు




**తొలి అక్షరం/కోరుట్ల డిసెంబర్ 13:** మొగిలి పేట గ్రామం లో నూతనం గా నిర్మిస్తున్న కోటి లింగాల ఆల య పనులను పర్శిలించిన టీపీ సీసీ డెలిగేట్ సుజిత్ రావు వారితో పాటు మెట్ పల్లి వ్యవసాయ మా ర్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవ ర్ధన్ వీడీసీ చైర్మన్ మహబూబ్ ఖాన్ దే వాలయ చైర్మన్ నరేష్ దండవేణి న ర్సయ్య గోల్కొండ గంగ రెడ్డి (బా బ్జి)బాలి మహేందర్ నర్సారెడ్డి సా యిరాం నైనేని లక్ష్మణ్ నడిపన్న ఇ తర వీడీసీ సభ్యులు దేవాలయ క మిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కీచక కిష్టయ్యపై పోక్స్ ఆక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు...

**- స్కూల్ క్లాస్ రూమ్‌లో విద్యార్థులతో అసభ్యకరంగా ప్రవర్తన**



**తొలి అక్షరం/వికారాబాద్:** వికారాబాద్ జిల్లా ధరూర్ స్టేషన్ లోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగు టీచర్ గా పని చేస్తున్న పెద్ద గొల్ల కిష్టయ్య పోచయ్య, వయస్సు: 58 సంవత్సరాలు, వృత్తి:టీచర్, నివాసం: అక్నాపూర్, నవాబుపేట మండలం రోజు స్కూల్ కి తాగచ్చి పిల్లలతో అసభ్యంగా ప్రవర్తించడం, పిల్లలపై ఎక్కడపడితే అక్కడ చేయి వేయడం, అందంగా ఉన్నావని చెప్పి డ్రెస్ విపమని ఇబ్బంది పెట్టడం, చాక్లెట్లు ఇస్తానని చెప్పి అతని పైన కూర్చోబెట్టుకొని ఎక్కడ పడితే అక్కడ గిల్లటం, మెచ్యూర్ అయ్యావా అని అ ఇబ్బంది పెడుతూ ఇంట్లో వాళ్లకు చెప్తే కొడతానని బెదిరించడం జరిగిందని తెలపడంతో, ఫిర్యాదు దారురాలు తన పిల్లలకైనా ఇంకెవరికైనా ఇలా చేస్తున్నాడని అడగడంతో వారితోపాటు అదే గ్రామానికి చెందిన మరో కొంతమంది విద్యార్థినులకు ఇదే విధంగా అసభ్యంగా వ్యవహరించి ఇబ్బంది పెడుతున్నాయని తెలియడంతో, అతని మీద ఈరోజు ధరూరు పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయనైనది. ఇట్టి ఫిర్యాదు పై పోక్సో చట్టం ప్రకారం కేసు నమోదు చేయనైనది.

## నర్సంపేట నుండి అరుణాచలంకి ప్రత్యేక బస్సులు

**- డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ**

**తొలి అక్షరం/నర్సంపేట, డిసెంబర్ 13:** నర్సంపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త తేది 20 శుక్రవారం సాయంత్రం నర్సంపేట నుండి 23 సోమవారం వరకు 4 రోజులు అరుణాచలం గిరి ప్రదక్షనకు 36సీట్లు గల సూపర్ లగ్జర్ బస్సు ను ప్రారంభించనున్నట్లు నర్సంపేట డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ ఒక ప్రకటనలో తెలియజేసారు. నర్సంపేట నుండి బీచుపల్లి హనుమాన్ టెంపుల్ జోగులాంబ అమ్మవారి టెంపుల్ కాణిపాకం వినాయక టెంపుల్ వెల్లూరు గోల్డెన్ టెంపుల్ అరుణాచలం గిరి ప్రదక్షణ దర్శనాల అనంతరం తిరుగు ప్రయాణం కలదు.కావున ఇట్టి సదావకాశాన్ని ప్రజలు వినియోగించుకోగలరు అని కోరారు సంప్రదించు నంబర్లు 9959226052, 8919313229 మరియు 9989038476.

